క్లుప్తంగా

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

పామర్రు: బాధిత కుటుంబాలకు సీఎంఆర్‌ఎఫ్ ఎంతో ఆసరాగా ఉంటుందని ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా అన్నారు. స్థానిక కార్యాలయంలో బాధితులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని 18 మంది లబ్ధిదారులకు రూ.19,34,547ను అందజేశామని తెలిపారు. జనసేన ఇన్‌చార్జి తాడిశెట్టి నరేష్, పార్టీ నాయకులు శోభన్ బాబు, రామాంజనేయులు, సుబ్రమణ్యం, సందీప్ ఆంజనేయులు పాల్గొన్నారు.

క్రికెట్ పోటీల్లో ఫైనల్స్‌కు చేరిన గుడ్లవల్లేరు ఉద్యోగులు

గుడ్లవల్లేరు: కృష్ణా జిల్లా పంచాయతీ రాజ్ ఉద్యోగులకు గుడివాడ ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రికెట్ పోటీల్లో బుధవారం గుడ్లవల్లేరు మండలానికి చెందిన ఉద్యోగులు ఫైనల్స్‌కు చేరుకున్నారు. గ్రామ కార్యదర్శులు ఎలీషారావు, చాపరాల రాజేష్, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

ఏడుగురు చిన్నారులకు ఫిజియోథెరపీ

మండవల్లి: మండలంలోని లోకుమూడి భవిత స్పెషల్ స్కూల్లో ప్రత్యేక అవసరాలు గల ఏడుగురు పిల్లలకు మంగళవారం ఫిజియోథెరపిస్ట్ సునీత పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ క్యాంపులో మాదిరిగా ఇంటివద్ద పిల్లలతో ఆసనాలు చేయించాలన్నారు. హైస్కూల్ హెచ్‌ఎం ఎండీ సుఫియాన్ క్యాంప్‌ను పర్యవేక్షించారు. ఐఈఆర్‌టీలు టి.అరుణకుమారి, పి.వసంత, శైలజ పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రం ప్రారంభం

మండవల్లి: మండలంలోని లింగాల సొసైటీలోని రైతు సేవా కేంద్రంలో మినుము రైతు కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ప్రారంభించారు. మార్క్‌ఫెడ్ డీఎం గుప్తా, వ్యవసాయ సహాయ సంచాలకులు జి.వెంకటమణి హాజరై రైతులకు అవగాహన కల్పించారు. మండల వ్యవసాయాధికారి ఎస్‌కే జరీనా, పీఏసీఎస్ సెక్రెటరీ నరసింహారావు, శ్రీను, మార్క్‌ఫెడ్ సిబ్బంది శ్రీకాంత్ పాల్గొన్నారు.

గుడ్లవల్లేరులో..

గుడ్లవల్లేరు: మినుము, పెసర కొనుగోలు కేంద్రాన్ని డీసీఎంఎస్ వారి ఆధ్వర్యంలో గుడ్లవల్లేరు మార్కెట్ యార్డ్‌లో బుధవారం ప్రారంభించారు. ప్రభుత్వ మద్దతు ధర మినుము పంటకు క్వింటాల్‌కు రూ.7,400, పెసరకు క్వింటాల్ రూ.8,682 నిర్ణయించినట్లు ఏఓ ఎల్.సునీల్ తెలిపారు. మండలంలోని రైతులందరూ ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ఉన్న అపరాలను కొనుగోలు కేంద్రాల్లో విక్రయించుకోవచ్చని తెలిపారు. డీసీఎంఎస్ ఫీల్డ్ సూపర్‌వైజర్ అమల్‌కుమార్, నవీన్, టెక్నికల్ అసిస్టెంట్ స్పందన పాల్గొన్నారు.


కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోండి

ముదినేపల్లి రూరల్: దేవపూడి సొసైటీలో ఏర్పాటుచేసిన మినుము కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ గుప్తా, మండవల్లి ఏడీఏ జి.వెంకటమణి, ఏఓ వేణుమాధవ్ కోరారు. మండలంలోని పెదపాలపర్రు, వడాలి రైతు సేవా కేంద్రాల్లో మినుము కొనుగోలు కేంద్రంపై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు.

ఘనంగా పుస్తక దినోత్సవం

గుడివాడ టౌన్: స్థానిక ఏఎన్నార్ కళాశాల్లో బుధవారం ప్రపంచ పుస్తక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పీజేఎస్ కుమార్ మాట్లాడుతూ పుస్తకాలు చదవడం వలన తెలివైన సమాజాన్ని నిర్మించవచ్చన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ కేఎస్ అప్పారావు, వైస్ ప్రిన్సిపాల్ బీఎస్ఎస్ పద్మజ పాల్గొన్నారు.

కోటిరెడ్డి సేవలు మరువలేనివి



పామర్రు: వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు, ఎంపీటీసీ మాజీ సభ్యుడు ఎరువ కోటిరెడ్డి(70) పార్టీ కి చేసిన సేవలు మరువ లేనివని వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధికారి ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ పేర్కొన్నారు. బుధవారం కోటిరెడ్డి మృతదేహాన్ని ఆయన సందర్శించి, ఘనంగా నివాళులర్పించారు. మృతుడి భార్య, కుమారుడు, కుమార్తెలను అనిల్ కుమార్ పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు తాడిశెట్టి శ్రీనివాసరావు, జెడ్పీటీసీ సభ్యుడు జొన్నల రామ్మోహన్‌రెడ్డి , ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్, వైస్ ఎంపీపీలు ఆరేపల్లి శ్రీనివాసరావు, రమాదేవి, కో-ఆప్షన్ సభ్యులు ఎండీ హస్మతుల్లా, పార్టీ మండల అధ్యక్షుడు కాకర్ల వెంకటేశ్వరరావు, టౌన్ అధ్యక్షుడు నందిపాటి సురేష్‌రెడ్డి పాల్గొన్నారు.

హెచ్‌ఎంకు సత్కారం

ముదినేపల్లి రూరల్: మండలంలోని వాడవల్లి యూపీ స్కూల్ హెచ్‌ఎం సాయిలక్ష్మిని విద్యార్థులు, తల్లిదండ్రులు బుధవారం సత్కరించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ హెచ్‌ఎం సాయిలక్ష్మి విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను బోధించడంతో పాటు పాఠశాల అభివృద్ధికి తనవంతు కృషి చేసినట్లు పేర్కొన్నారు.

రహదారులు ఇలా.. ప్రయాణించేదెలా..!

- మరమ్మతులకు నోచుకోని రోడ్లు
- ప్రమాదాలబారిన పడుతున్న ప్రయాణికులు



రాళ్లు తేలిన కృష్ణాపురం-లంకపల్లి ఆర్‌అండ్‌బీ రోడ్డు



శ్రీరంగపురం వద్ద కుంగిన రహదారి

పమిడిముక్కల: మండలంలోని పలు రహదారులు అధ్వానంగా మారడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. కృష్ణాపురం నుంచి చోరగుడి, శ్రీరంగపురం, లంకపల్లి వరకు ఉన్న ప్రధాన రహదారి అధ్వానంగా మారింది. రోడ్డంతా గుంతలు పడి, రాళ్లు లేచి ప్రమాదకరంగా ఉంది. చోరగుడి, శ్రీరంగపురం, లంకపల్లి ప్రాంతాల్లో పలుచోట్ల రోడ్డు కుంగి పోయింది. ప్రమాదకరంగా మారిన రహదారిపై రాకపోకలు సాగక వాహనదారులు, ఆయా గ్రామాల ప్రజలు అవస్థలు పడుతున్నారు. గ్రామాల్లోకి కనీసం ఆటోలు కూడా రావడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి పనికీ పమిడిముక్కల, ఉయ్యూరు వెళ్లాల్సి ఉందని, రోడ్డు సరిగా లేక ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు.

బస్సులు నడపలేక అవస్థలు

ఉయ్యూరు డిపో నుంచి శ్రీకాకుళం వరకు ఈ రోడ్డులో ఆర్టీసీ సర్వీస్ నడుపుతున్నారు. మండల పరిధిలోని పలు గ్రామాల నుంచి విద్యార్థులు కాలేజీలకు, స్కూళ్లకు వెళ్లేందుకు ఈ బస్సే ఆధారం. ఈ సర్వీస్ ఎప్పుడూ రద్దీగానే ఉంటుంది. రోడ్డంతా గుంతలమయంగా ఉండటంతో బస్‌లు నడపలేక డ్రైవర్లు ఇబ్బందులు పడుతున్నారు. గుంతల వల్ల బస్సు ఆలస్యమవుతుండటంతో కాలేజీలకు, స్కూళ్లకు సమయానికి చేరుకోలేక పోతున్నామని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మిగిలిన రోడ్ల పరిస్థితీ అంతే

పమిడిముక్కల-మేడూరు, చోరగుడి-గోపాలకృష్ణాపురం, చోరగుడి-అలీనఖీపాలెం రహదారుల పరిస్థితి కూడా అలాగే ఉంది. గుంతలు పడి, రాళ్లు లేచి ప్రమాదకరంగా ఉన్నాయి. రాత్రి వేళల్లో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఇటీవల కూటమి ప్రభుత్వం సంక్రాంతి నాటికి రహదారులను అభివృద్ధి చేస్తామని ప్రకటించింది. అయితే ప్రమాదకరంగా మారిన ఈ రహదారులకు కనీసం మరమ్మతులు కూడా చేపట్టలేదు.

అధ్వానంగా మేడూరు రోడ్డు



పమిడిముక్కల నుంచి మేడూరు రోడ్డు అధ్వానంగా ఉంది. రోజూ వివిద పనుల మీద పమిడిముక్కల రావాల్సి ఉంది. రోడ్డు గుంతలమయంగా ఉండటంతో రాకపోకలు సాగడం లేదు. రోడ్డుకు కనీసం మరమ్మతులైనా చేపట్టాలి.

– కొక్కిలిగడ్డ ఆనంద్, మేడూరు

గోపాలకృష్ణాపురం రోడ్డు బాగుచేయరూ..



చోరగుడి నుంచి గోపాలకృష్ణాపురం రోడ్డు పూర్తిగా పాడైపోయింది. చోరగుడికి వెళ్లాలంటే అవస్థలు పడుతున్నాం. పూర్తి స్థాయిలో రహదారిని అభివృద్ధి చేయాలి.

– బంద్రపల్లి నాగరాజు, గోపాలకృష్ణాపురం

లంకపల్లి రోడ్డుకు మోక్షమెప్పుడో?



మంటాడలంకపల్లి ప్రధాన రహదారి కృష్ణాపురం నుంచి లంకపల్లి వరకు ప్రమాదకరంగా మారింది. రహదారిపై ప్రయాణం ప్రాణసంకటంగా మారింది. మండలంలోని పలు గ్రామాలను కలుపుకుని వెళ్లే ఈ రహదారి అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు చర్య తీసుకోవాలి.

– గంద్రపు రాకేష్, లంకపల్లి

ప్రతిపాదనలు రూపొందించాం

రహదారుల అభివృద్ధికి ప్రతిపాదనలు రూపొందించి ఉన్నతాధికారులకు పంపించాం. నిధులు మంజూరు కాగానే రోడ్ల అభివృద్ధి పనులు ప్రారంభిస్తాం.

– మల్లికార్జున, ఆర్‌అండ్‌బీ ఏఈ

టీడీపీకి మసిముక్కు రాజీనామా

గుడివాడరూరల్: తెలుగుదేశం పార్టీ సభ్యత్వానికి, పార్టీకి రాజీనామా చేసినట్లు రామనపూడి ఆ పార్టీ సీనియర్ నాయకుడు, పీఏసీఎస్ మాజీ ఉపాధ్యక్షుడు మసిముక్కు సత్యనారాయణ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ సీఎం చంద్రబాబునాయుడు గొప్ప పరిపాలనదక్షుడని నమ్ముతూ 2024ఎన్నికల్లో గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము విజయానికి కృషి చేశానన్నారు. కేంద్రంలోని బీజేపీకి తలొగ్గి వక్ఫ్ చట్ట సవరణ బిల్లుకు మద్దతు ఇవ్వడం, రైతు వ్యతిరేక నిర్ణయాల వల్ల గిట్టుబాటు ధరలేకపోవడం, పింఛన్లు తొలగించడం, ప్రజలకు పన్నుల భారం మోపడాన్ని వ్యతిరేకిస్తూ పార్టీకి తన భార్య కాశీశ్వరితో కలసి రాజీనామా చేసినట్లు పేర్కొన్నారు. దీంతో పాటు ఎమ్మెల్యే రాముకు రాజకీయ అనుభవం లేక సరైన నిర్ణయాలు తీసుకోవడంలో విఫలమవుతున్నారన్నారు. 2029 ఎన్నికల్లో రాము గెలిచే పరిస్థితి లేదని పేర్కొన్నారు.

జూనియర్ కళాశాల్లో కొత్త కోర్సులు

మండవల్లి: మండవల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల్లో ఈ విద్యాసంవత్సరం నుంచి బైపీసీ, ఎంబైపీసీ గ్రూపులను ప్రవేశపెట్టనున్నట్లు ప్రిన్సిపాల్ గుడివాడ సుధాకర్ ఒక ప్రకటనలో బుధవారం పేర్కొన్నారు. కళాశాల్లో ప్రస్తుతం ఎంపీసీ, హెచ్ఈసీ, సీఈసీ గ్రూపులు ఉన్నాయని తెలిపారు. వివిధ హైస్కూళ్లకు, గ్రామాల్లో విద్యార్థుల వద్దకు వెళ్లి కళాశాల్లో ప్రవేశపెట్టనున్న గ్రూపులపై ప్రచారం చేస్తున్నారు.

బంగారు మంగళసూత్రం బహూకరణ

ఐనంపూడి(పామర్రు): గత సర్పంచ్ ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానం మేరకు గ్రామంలో ఏ కుటుంబంలో వివాహం జరిగినా వారికి బంగారు మంగళసూత్రం బహుమతిగా అందజేస్తున్నట్లు ఐనంపూడి సర్పంచ్ భట్టుపరంజ్యోతి రాఘవ పేర్కొన్నారు. బుధవారం ఐనంపూడిలో వివాహం జరుపుతున్న బసవ శంకరావు లక్ష్మీ దంపతులకు బంగారు మంగళ సూత్రం బహూకరించారు.

పామర్రులో 82 శాతం ఉత్తీర్ణత

పదిలో సత్తా చాటిన విద్యార్థులు



ప్రథమ స్థానం సాధించిన ఊర్వ 578/600

పామర్రు: పదో తరగతి పరీక్ష ఫలితాల్లో మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన మొత్తం 584 మందికి 560 మంది పాసై 82 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ-2 పద్మవాణి పేర్కొన్నారు. బుధవారం స్థానిక కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ పసుమర్రు జెడ్పీ హైస్కూల్లో నూరుశాతం ఫలితాలు సాధించారన్నారు. మండల స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలో మొదటి స్థానం జమీగొల్వేపల్లిలోని జెడ్పీ హైస్కూల్ విద్యార్థిని కొరివి ఊర్వ 578/600 మార్కులు సాధించినట్లు తెలిపారు. నిమ్మకూరు ఏపీ గురుకుల పాఠశాలకు చెందిన దిడ్ల యశస్విని 577/600 సాధించి ద్వితీయస్థానం సాధించారని పేర్కొన్నారు. పామర్రు జెడ్పీ హైస్కూల్‌కు చెందిన కె.హర్షిని 562/600 సాధించి మూడో స్థానంలో ఉన్నట్లు తెలిపారు.

కలిదిండిలో 76 శాతం

కైకలూరు: కలిదిండి మండలంలో బుధవారం విడుదలైన పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థులు 76.56 శాతం ఉత్తీర్ణత నమోదు చేశారు. మండలంలో 593 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 454 మంది ఉత్తీర్ణత సాధించారు. కలిదిండి జెడ్పీ హైస్కూల్‌కు చెందిన ఎ.రవిప్రకాష్ 586 మార్కులతో మండలంలో ప్రథమ స్థానం సాధించగా భాస్కరరావుపేట హైస్కూల్‌కు చెందిన విద్యార్థి వి.శ్రీనివాసరావు 576 మార్కులతో ద్వితీయ స్థానం సాధించాడు. అదేవిధంగా కలిదిండి హైస్కూల్‌కు చెందిన మారుబోయిన సాయి నాగచందు సైతం 576 మార్కులు సాధించాడు.

మండవల్లిలో 72 శాతం

మండవల్లి:మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి పరీక్షల్లో 72శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ తెలిపారు. మండలంలోని కానుకొల్లు హైస్కూల్‌లో అత్యధికంగా 94శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. లింగాలలో 93శాతం సాధించారు. విశ్వశాంతి, విశ్వభారతి ప్రైవేట్ పాఠశాలలు నూరు శాతం ఉత్తీర్ణత సాధించాయి. లింగాల హైస్కూల్ విద్యార్థి బి ధీరజ్ సాయి విశాల్ 587 మార్కులతో ప్రథమస్థానం , మండవల్లి హైస్కూల్ విద్యార్థి ఎన్ లక్ష్మీసమీత 582 మార్కులతో రెండోస్థానం సాధించగా, సైదు జయభారతి 568 మార్కులు సాధించింది.

పమిడిముక్కలలో 80 శాతం



జువారియ ఫిరదోస్, 579 మార్కులు

పమిడిముక్కల: పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో మండలంలో మొత్తం 419 మంది విద్యార్థులకు గాను 336 మంది పాసై 80 శాతం ఉత్తీర్ణత సాధించారని ఎంఈఓ శ్రీనివాస్ తెలిపారు. బుధవారం విడుదలైన పదో తరగతి పరీక్ష ఫలాతాల్లో జీసస్ ఉన్నత పాఠశాల, ఎంకే బాబు ఉన్నత పాఠశాలలు నూరుశాతం ఉత్తీర్ణత సాధించాయి. చోరుగుడి హైస్కూల్ 79 శాతం, అగినపర్రు 81 శాతం, పమిడిముక్కల 83 శాతం, తాడంకి 76 శాతం, ఐనపూరు 74 శాతం, మేడూరు 67 శాతం , హనుమంతపురం 62, కపిలేశ్వరపురం 62 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ తెలిపారు. జీసస్ ఉన్నత పాఠశాలకు చెందిన జువారియ ఫిరదోస్ 579 మార్కులు సాధించి మండలంలో ప్రథమ, కాగిత యామిని 575 మార్కులు సాధించి ద్వితీయ, గంజాల దుర్గాప్రకాష్ 575 మార్కులు సాధించి ద్వితీయ స్థానం పొందారు. చోరగుడి ఉన్నత పాఠశాలకు చెందిన మీర్జా హెనా జహీరా 566 మార్కులు, తాడంకి హైస్కూల్‌కు చెందిన జి.శివవీరబాబు(565), పమిడిముక్కల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన బోలెం భవ్య(558) మార్కులు సాధించారు.

పురపాలక సంఘ పాఠశాలల్లో..



పవన్‌కల్యాణ్ (573)

గుడివాడ టౌన్: 10వ తరగతి పరీక్షల్లో పురపాలక సంఘ పాఠశాలల్లో ఇరువురు విద్యార్థులు టౌన్ టాపర్స్‌గా నిలిచారని ఎంఈఓ బాలాజీ తెలిపారు. పురపాలక సంఘ పరిధిలో ఆరు ఉన్నత పాఠశాలలు ఉండగా వారిలో ఎస్‌జీవీఎస్‌జీ మున్సిపల్ హైస్కూల్ (బేతవోలు)విద్యార్థి ఎస్.పవన్‌కల్యాణ్, ఏకేటీపీ బాలికోన్నత పాఠశాల విద్యార్థిని టి.తేజశ్రీలు 573మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచారన్నారు. గుడివాడలోని ఆరు పాఠశాలల్లో మొత్తం 412 మంది పరీక్షకు హాజరు కాగా 292 మంది ఉత్తీర్ణులై 70.87 శాతం ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. కాగా స్థానిక ఏజీకే మున్సిపల్ హైస్కూల్ విద్యార్థులు మొత్తం ఉత్తీర్ణతలో గత నాలుగు సంవత్సరాలుగా ప్రథమ స్థానం సాధించినట్లు తెలిపారు.

తోట్లవల్లూరులో 62 శాతం



సీహెచ్ బాల భవ్యశ్రీ (547)

తోట్లవల్లూరు: పదో తరగతి పరీక్ష ఫలితాల్లో మండలంలో 62 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ జి.వెంకటేశ్వరరావు తెలిపారు. మొత్తం 178 మంది పరీక్షలు రాయగా 110 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ఆయన తెలిపారు. పెనమకూరు జెడ్పీ పాఠశాలకు చెందిన సీహెచ్ బాల భవ్యశ్రీ 547 మార్కులు సాధించి మండలంలో ప్రథమ స్థానంలో నిలిచింది. వల్లూరుపాలెం జెడ్పీ పాఠశాలకు చెందిన వడుగు కీర్తన 535తో ద్వితీయ, నూతులపాటి హరిప్రియ 533 మార్కులతో తృతీయ స్థానం సాధించింది.

సంజనకు 574 మార్కులు



ఎస్ నాగలక్ష్మి సంజన (574)

గుడ్లవల్లేరు: పదో తరగతి పరీక్ష ఫలితాల్లో మండలంలోని వడ్లమన్నాడు జెడ్పీహెచ్ఎస్ విద్యార్థిని ఎస్ నాగలక్ష్మి సంజన 600 మార్కులకు గాను 574మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది. జెడ్పీహెచ్ఎస్ పెంజెంద్ర విద్యార్థిని ఆర్.అక్ష 572మార్కులు సాధించి రెండో స్థానం సాధించింది. ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల అంగలూరు విద్యార్థిని అబ్దుల్ ఖతీజ తాహిర 571మార్కులు సాధించి మూడో స్థానంలో నిలిచింది. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ఎంఈఓ-1 జి.జగన్ మోహన్ రావు, ఎంఈఓ-2 జి.గోపాల్‌రావు, వడ్లమన్నాడు రైతు క్లబ్ కన్వీనర్ పెన్నేరు ప్రభాకర్ అభినందించారు.

నందివాడలో..



సూర పల్లవి (574)

నందివాడ: మండలంలోని రుద్రపాక జెడ్పీ హైస్కూల్ విద్యార్థిని సూర పల్లవి 574 మార్కులు సాధించి మండల టాపర్ గా నిలిచింది. ఆ విద్యార్థినికి స్కూల్ హెచ్‌ఎం, సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

పదో తరగతి ఫలితాల్లో ప్రతిభ



కె.ప్రేమ్‌కుమార్ (597) (విశ్వభారతి)



కె.వర్షిత (596) (విశ్వభారతి)



ఉత్తీర్ణులైన విద్యార్థులతో విద్యావికాస్ యాజమాన్యం

గుడివాడ టౌన్: పదో తరగతి పరీక్షల్లో తమ విద్యార్థులు కోరుకొండ ప్రేమ్‌కుమార్ 597/600, కె. వర్షిత 596/600 మార్కులు సాధించి టాపర్స్‌గా నిలిచారని విశ్వభారతి విద్యా సంస్థల చైర్మన్ పొట్లూరి శ్రీమన్నారాయణ బుధవారం తెలిపారు. మొత్తం 917 మంది హాజరుకాగా 865 మంది 500 మార్కుల పైబడి ఉత్తీర్ణత సాధించారని తెలిపారు.

కేకేఆర్ గౌతమ్ హైస్కూల్లో..



ఎం. దీపేష్‌రెడ్డి (596) (కేకేఆర్‌గౌతమ్)



బి.సాయి హస్విత (594) (కేకేఆర్‌గౌతమ్)

కేకేఆర్ గౌతమ్ విద్యార్థులు 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో ఎం. దీపేష్ రెడ్డి 596/600, ఎస్ జోయల్ త్యాగి, కె. లాస్య నాగశ్రీ, బి కార్తీక్ గణేష్‌రెడ్డి, ఆర్. రుక్కయ్య 595, గీతశ్రీవత్సవ్, ఎం. ప్రణీత్ సాయి విష్ణు, ఎంవి శ్రీసాయి ద్రాక్షాయిని, బి. సాయి హస్వితలు 594 మార్కులు సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ సత్యారామ్ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ బ్రాంచ్‌లలో 590 పైబడి 46 మంది, 580 పైబడి 208 మంది, 500 మార్కులు పైబడి 1,398 మంది ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు.

విద్యావికాస్ హైస్కూల్లో..

విద్యావికాస్ హైస్కూల్లో కొల్లారెడ్డి పూర్ణిమ 590/600 మార్కులతో ప్రథమ, ఎస్. నాగసాయి 588మార్కులతో ద్వితీయ, పి. తరణీసాయి 584 మార్కులతో తృతీయ స్థాయి కైవసం చేసుకున్నట్లు విద్యావికాస్ డైరక్టర్ కొమ్మినేని సాంబశివరావు తెలిపారు.

విశ్వ విజ్ఞాన్ హైస్కూల్లో..

విశ్వవిజ్ఞాన్ హైస్కూల్లో టి.నాగలిఖిత 593/600 మార్కులు సాధించి ప్రథమ, బి. ఈశ్వర్, ఎ. సమీరాలు 578 మార్కులు సాధించి ద్వితీయ, జి. హృత్విక్‌వర్మ 570 మార్కులతో తృతీయ స్థానం సాధించినట్లు పాఠశాల హెచ్‌ఎం ఎస్. రాంబాబు, ప్రిన్సిపాల్ భారతి తెలిపారు.

విద్యాలయ హైస్కూల్లో..

విద్యాలయ హైస్కూల్లో కె.కృష్ణమణికుమార్ 586 మార్కులతో ప్రథమ స్థానం సాధించిన ట్లు పాఠశాల డైరెక్టర్ బొప్పన విజయభాస్కర్ తెలి పారు. తమ విద్యార్థులు 14 మంది 550 పైబడి, 40 మంది 500 పైబడి మార్కులు సాధించారని తెలిపారు.

'పది'లో 93 శాతం ఉత్తీర్ణత



జి.మానస కృష్ణసాయి (569)

పెదపారుపూడి: పదో తరగతి ఫలితాల్లో పెదపారుపూడి మండలం 93 శాతం ఉతీర్ణత సాధించిన్నట్లు ఎంఈఓ బి. శ్రీనివాస్ బుధవారం తెలిపారు. మొత్తం 194 మందికి 182 మంది విద్యార్థులు ఉతీర్ణత సాధించినట్లు పేర్కొన్నారు. మండలంలోని వెంట్రప్రగడ హైస్కూల్‌కు చెందిన గొరిపర్తి మానస కృష్ణసాయి 569 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచిందన్నారు. అదే హైస్కూల్‌కు చెందిన కొమ్మా నవ్య 566 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచింది. యలమర్రు హైస్కూల్‌కి చెందిన ఎం.స్నేహా 558 మార్కులు సాధించి తృతీయ స్థానంలో నిలిచిన్నట్లు పేర్కొన్నారు.

విద్యా కుసుమాలు



మొవ్వ మండలంలో ప్రతిభ చూపిన విద్యార్థినులు

మొవ్వ: మండలంలోని కాజ శ్రీ పేకేటి నరసారెడ్డి జెడ్పీ హైస్కూల్ విద్యార్థిని ఆర్ చైత్ర శివ నాగసాయిశ్రీ 600 మార్కులకు 575 మార్కులు సాధించి ప్రభుత్వ పాఠశాలల స్థాయిలో మండలంలో మొదటి స్థానాన్ని సాధించింది . నిడుమోలు జెడ్పీ హైస్కూలు విద్యార్థిని తోట జ్ఞాన శ్రీవల్లి 574 మార్కులు సాధించి మండలంలో రెండో స్థానాన్ని, కాజ శ్రీ పేకేటి నరసారెడ్డి జెడ్పీ హై స్కూల్ విద్యార్థిని కే సంజన 572 మార్పులు సాధించి మూడవ స్థానాన్ని కైవసం చేసుకున్నారు.

సంక్షిప్త వార్తలు

గోదాము ప్రారంభం

గూడపాడు(మొవ్వ): మొవ్వ శ్రీ వేణుగోపాల పీఏసీఎస్ పరిధిలోని గూడపాడు గ్రామంలో బహుళ ప్రయోజన సౌకర్య గోదామును ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంకు బ్రాంచ్ మేనేజర్, పీఏసీఎస్ స్పెషల్ ఆఫీసర్ సత్యనారాయణ, సర్పంచ్ తాత ఉగాది లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు

గుడ్లవల్లేరు: స్థానిక బస్టాండ్ సెంటర్లో జై భీమ్ యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని బుధవారం తహసీల్దార్ బి.లోకరాజు, ఎస్ఐ ఎన్.వి.వి.సత్యనారాయణ ప్రారంభించారు. కామధేను ఆటోమొబైల్ అధినేత కొల్లిపర పార్థసారథి, అనసూయ దంపతులు, జై భీమ్ యువజన సేవా సంఘం మేనేజింగ్ డైరెక్టర్ దార్ల కిషోర్ తదితరులు పాల్గొన్నారు

పదోతరగతి విద్యార్థికి నగదు ప్రోత్సాహం

జురువరం(పామర్రు): పదో తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబర్చి 574 మార్కులు సాధించిన లీలా కృష్ణమనోహర్‌కు ప్రోతాహకంగా రూ.25 వేలను బుధవారం అందించామని ఉషోదయ ప్రిన్సిపాల్ ఎండీ రఫీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల్లో 93శాతం ఫలితాలు సాధించామని తెలిపారు.

పాస్టర్లందరికీ గౌరవ వేతనం ఇవ్వండి

పామర్రు: పాస్టర్లందరికీ గౌరవ వేతనం అందేలా తగు చర్యలు తీసుకోవాలని పాస్టర్ల సంక్షేమ సంఘ అధ్యక్షుడు సాల్మన్ కొల్లాబత్తుల అన్నారు. స్థానిక విజన్ లైఫ్ సెంటర్‌లో బుధవారం నియోజకవర్గ పాస్టర్ల సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ ఇటీవల మృతి చెందిన పగడాల ప్రవీణ్‌కుమార్‌కు నివాళులర్పించామన్నారు.

సూర్యఘర్‌పై విద్యార్థులకు శిక్షణ

ముదినేపల్లి రూరల్: స్థానిక ఐటీఐ కళాశాల్లో కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సూర్యఘర్ పథకం కింద సోలార్ ఏర్పాట్లపై శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. ఏలూరు ప్రభుత్వ ఐటీఐ కళాశాల జిల్లా శిక్షణాధికారి కె రామాంజనేయులు ఆధ్వర్యంలో శిక్షణ ప్రారంభించారు.

మహిళలు అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలి

కైకలూరు: పురుషులతో సమానంగా మహిళలు అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలని ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ అన్నారు. కలిదిండి రైతుభరోసా కేంద్రంలో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టుమెషిన్ శిక్షణ కేంద్రాన్ని బుధవారం ప్రారంభించారు. కూటమి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు పలువురు పాల్గొన్నారు.

హైస్కూల్లో ప్రవేశాల కోసం ప్రచారం

ముదినేపల్లి రూరల్: మండలంలోని వైవాక హైస్కూల్లో విద్యార్థుల ప్రవేశాల కోసం గ్రామస్తులు బుధవారం ప్రచారం నిర్వహించారు. గ్రామంలో ఇప్పటివరకు ప్రాథమికోన్నత పాఠశాల కొనసాగుతుండగా ఇటీవల ఈ పాఠశాలను హైస్కూల్‌గా అప్‌గ్రేడ్ చేశారు. దీంతో గ్రామంతో పాటు సమీప గ్రామాల నుంచి బంటుమిల్లి మండలం పెదతుమ్మిడి హైస్కూల్‌కు వెళ్లే విద్యార్థులు వైవాక హైస్కూల్లోనే విద్యనభ్యసించే అవకాశం ఏర్పడింది.

కమిషనర్ బాధ్యతల స్వీకరణ



కమిషనర్‌కు స్వాగతం పలుకుతున్న మున్సిపల్ ఉద్యోగులు

గుడివాడ టౌన్: గుడివాడ మున్సిపల్ కమిషనర్‌గా సింహాద్రి మనోహర్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. కాకినాడ కార్పొరేషన్ డెప్యూటీ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్న మనోహర్ బదిలీపై గుడివాడకు వచ్చారు. మున్సిపల్ ఉద్యోగులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం మున్సిపల్ ప్రత్యేక అధికారి ఆర్డీఓ జి.బాల సుబ్రహ్మణ్యంను ఆయన మర్యాద పూర్వకంగా కలిశారు.

మంచినీటి చెరువు పరిశీలన

కైకలూరు: కలిదిండి మండలం వెంకటాపురం మంచినీటి చెరువును ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ బుధవారం పరిశీలించారు. కామినేని మాట్లాడుతూ సర్పంచ్‌లు, సెక్రటరీలు, నీటిసంఘం నాయకులు సమన్వయం చేసుకుంటూ చివరి గ్రామాల వరకు మంచినీరు అందించాలన్నారు. కార్యక్రమంలో ఎన్డీఏ నాయకులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన సదస్సు

మండవల్లి: లింగాల సచివాలయం వద్ద ప్రకృతి వ్యవసాయ మండల ఇన్‌చార్జి నాగ విజయ ఆధ్వర్యంలో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. రైతులకు ప్రకృతి వ్యవసాయ విధానాలు, పీఎండీఎస్ పచ్చిరొట్ట పైర్ల పెంపకం దాని ఉపయోగాలు ట్రైనింగ్ ఎస్‌ఎఫ్ఏ మధుబాబు, మాస్టర్ ట్రైనర్ అగస్టు తెలియజేశారు. ఏఓ జరీనా మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ విధానాలను పాటిస్తూ సాగు ఖర్చుని తగ్గించుకోవాలని కోరారు. అనంతరం రైతులు మద్ది రామయ్య, పోతురాజు, భాను చంద్రశేఖర్, సత్యనారాయణ, నాగేశ్వరరావును సన్మానించారు.

గ్రామ బహిష్కరణ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

గుడివాడ టౌన్: దళితులను గ్రామ బహిష్కరణ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గుడివాడ దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం నెహ్రూచౌక్ సెంటర్‌లో ధర్నా చేశారు. అనంతరం ర్యాలీగా వెళ్లి ఆర్డీఓ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు. పిఠాపురం నియోజకవర్గం మల్లం గ్రామంలో అగ్రవర్ణాల వారు దళితులను సంఘ బహిష్కరణకు గురిచేయడం రాజ్యాంగ విరుద్ధం అన్నారు. దళిత సంఘాల నాయకులు పొంగులేటి జయరాజు, కంచర్ల సుధాకర్, దారం కరుణాకర్, కోటేశ్వరరావు, నాని, సీహెచ్ జోషి తదితరులు పాల్గొన్నారు.